# విశాలాంధ్ర

## ప్రకాశం
## బాపట్ల

శుక్రవారం 01 ఆగస్టు 2025 8 పేజీలు


# వరదలు వస్తే.. సిద్ధమేనా?

- అధికారులకు సమగ్ర ప్రణాళిక ఉండాలి
- కలెక్టర్ జె.వెంకట మురళి

**విశాలాంధ్ర - బాపట్ల :**

వరదలు వస్తే తక్షణమే నివారణ, సహాయక చర్యలకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. విపత్తు నిర్వహణ, నిర్మూలన, ముందస్తు ప్రణాళిక అంశాలపై ఆర్డీవోలతో గురువారం ఆయన ముందస్తు సమావేశం నిర్వహించారు. విపత్తుల నిర్వహణపై సూక్ష్మ స్థాయిలో సమగ్ర ప్రణాళిక ఉండాలని కలెక్టర్ చెప్పారు. కృష్ణానది వరద అకస్మాత్తుగా వస్తే మునిగే ప్రాంతాలు, ప్రభావిత ప్రాంతాల వివరాలు, జనాభా వివరాలు సేకరించాలన్నారు. తీర ప్రాంతంలో ఉన్న బాపట్ల జిల్లాకు తుపాను హెచ్చరికలు వస్తే ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో గుర్తించాలన్నారు. దెబ్బతినే గృహాలు, ప్రాంతాలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. అలాగే భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాలు, జలమయం అయ్యే గృహాల వివరాలు ముందస్తుగా గుర్తించాలన్నారు. వరద, తుపాను, భారీ వర్షాలకు నష్టాలు, ముందస్తుగా తీసుకోవలసిన చర్యలపై వేరువేరుగా ప్రణాళికలు రూపొందించాలన్నారు.కృష్ణానది ఎగువ ప్రాంతాలలో వర్షాలు అధికంగా కురవడం,డ్యాములలోకి వరద నీరు చేరుతుందన్నారు.ఈ నేపథ్యంలో వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నందున్న లంక గ్రామాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు.14 నివాస ప్రాంతాలు మునిగే అవకాశం ఉందన్నారు.కృష్ణానది కరకట్ట బలహీనంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలలో ఇసుక బస్తాలతో బలోపేత చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆ ప్రాంతాలలో గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు,వృద్ధులు చిన్నారులను గుర్తించి వివరాలు పంపాలన్నారు.మర బోట్లు సిద్ధం చేసుకోవాలన్నారు.పునరావాసు కేంద్రాలు ముందుస్తుగా గుర్తించాలన్నారు.మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు,పునరావాస కేంద్రాలలో పది రోజులు భోజన సదుపాయాలు అందించేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.సహాయక చర్యలకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు.ప్రతి 30 కుటుంబాలకు ఒక ఉద్యోగి అందుబాటులో ఉండేలా నియామకాలు చేసుకోవాలన్నారు. నివాస ప్రాంతానికి ఒక మండల అధికారిని నియ మించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్,డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్,ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, సిపిఓ షాలెంరాజు, సంబంధిత విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

రేపు సీఎం పర్యటనకు ఏర్పాట్లు

2లో

## కృష్ణా నదికి వరద నీరు

కొల్లూరు మండలం పెసర్లంక అరవిందవారధి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు

ప్రకాశం బ్యారేజ్ నుంచి వరద నీటిని సముద్రంలోకి విడుదల చేస్తుండటంతో కొల్లూరు మండల పరిధిలో కృష్ణా నదిలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. గురువారం బ్యారేజ్ నుంచి 2.60 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం కారణంగా కృష్ణా నది నిండుకుండలా మారింది. వరద తీవ్రత అధికంగా లేకపోవడంతో నదీ పరివాహక గ్రామాలలోని రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నదికి నీరు విడుదల చేయడం పలితంగా భూగర్భ జలాలు పెరుగుతాయన్న ఆశాభావం రైతాంగంలో వ్యక్తమవుతుంది. నదిలో నీటి ప్రవాహం ఉదృతంగా ఉండటంతో కొల్లూరు మండలపరిధిలోని పెసర్లంక అరవింద వారధి సమీపంలోని నక్కపాయ గండి ద్వారా వరద నీరు లోతట్టు ప్రాంతాలలోని పొలాలు, ఇటుక బట్టీలలోకి చేరుతుంది.

- విశాలాంధ్ర, కొల్లూరు :


సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి 7లో

చేనేత రంగ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి 8లో


## జయహో నిసార్.. జయహో ఇస్రో

ఇస్రో నాసా సంస్థల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిసార్ ప్రయోగం విజయవంతం అయినందుకు, శాస్త్రవేత్తలకు, ఇస్రోకు జయహో అంటూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనీ విద్యార్థులు వినూత్నంగా అభినందనలు తెలిపారు. నిసార్, ఇస్రో ఆకృతిలో విద్యార్థులు కూర్చొని జయహో అంటూ, శాస్త్రవేత్తలకు కృతజ్ఞతాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

-విశాలాంధ్ర, తర్లుపాడు :

## ఘనంగా కమల మాల్ ప్రారంభోత్సవం

సందడి చేసిన సినీ నటి అనసూయ

4లో

## రాజ్యాంగానికి విరుద్ధంగా
# రెడ్‌బుక్ పాలన

- అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు
- వైసీపీని అణచివేసేందుకు కార్యకర్తలపై ప్రభుత్వ వేధింపులు
- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

**విశాలాంధ్ర - ముండ్లమూరు :**

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగిస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. వైసీపీ కార్యకర్తలను వేధిస్తున్నారని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గురువారం పార్టీ మండల కన్వీనర్ చింతా శ్రీనివాస్ రెడ్డి అధ్య క్షతన బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో మరో ముఖ్య అతిథి జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వేధింపులతో ఇబ్బంది పడుతున్న ప్రతి కార్యకర్త, నాయకుడికి జగన్ 2029లో అధికారంలోకి రాగానే న్యాయం జరుగుతుందని ప్రతి కార్యకర్తకు బూచేపల్లి కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని, మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. గత ఐదు సంవత్సరాలు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి కష్టకాలంలో కూడా ప్రజా సంక్షేమాన్ని మరువలేదని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు వారి అవసరాలను గుర్తించి అడగకుండానే అవసరాలు తీర్చిన ఆదర్శ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. జెడ్పీ చైర్మన్ వెంకాయమ్మ మాట్లాడుతూ కమీషన్లకు కక్కుర్తి పడటం బూచేపల్లి కుటుంబ చరిత్రలోనే లేదని, ఇక ముందు కూడా రాదని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాం నుంచి ఆ కుటంబానికి బూచేపల్లి కుటుంబం తోడుగా ఉందని ఆమె గుర్తు చేశారు. దర్శి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం, వారిని ఆదరించేందుకు తమ తలుపులు ఎప్పుడూ తీసి ఉంటాయని పేర్కొన్నారు. పొదిలిలో అక్రమంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 40 మందిపై కేసులు బనాయించి వేధిస్తున్నారని, ఇలాంటి కుట్రలు, కుతంత్రాలకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసి రతన రాజు, రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి మేడికొండ జయంతి,నియోజకవర్గ రైతు అధ్యక్షుడు బంక నాగిరెడ్డి, మండల ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

# రేపు సీఎం పర్యటనకు ఏర్పాట్లు

**కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

**విశాలాంధ్ర – దర్శి :** అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 2వ తేదీన దర్శి మండలం, తూర్పువీరాయపాలెం గ్రామానికి విచ్చేయుచున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్ గోపాల కృష్ణతో కలిసి దర్శిలోని తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లుపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్నదాత సుఖీభవ రాష్ట్ర స్థాయి కార్యక్రమం దర్శి మండలం తూర్పువీరాయపాలెం గ్రామంలో జరుగుచున్నందున, సదరు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేయుచున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కేటాయించిన విధులను తూచాతప్పకుండా పాటిస్తూ అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి మరియు పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం జరుగుచున్నందున సంబంధిత శాఖల హెచ్ఓడిలు ఈ కార్యక్రమానికి వస్తున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి రైతులతో ఇంటరాక్ట్ అవుచున్నందున సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు లక్ష్మీ ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ జేడి రవి కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. తొలుత రాష్ట్ర సాంఘిక మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్తో కలిసి తూర్పు వీరాయపాలెంలో పర్యటించి బహిరంగ సభ, హెలిప్యాడ్ కోసం స్థల పరిశీలించి అధికారులకు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.

## రైతుల పరపతి పెంచేలా నిర్ణయాలు

**మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య**

**విశాలాంధ్ర – గిద్దలూరు :** రైతుల పరపతి పెంచేలా మార్కెట్ కమిటీ నిర్ణయాలు ఉంటాయని గిద్దలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య అన్నారు. గురువారం ఆయన మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన గిద్దలూరు రైతన్నకి మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి అధికంగా నిధులు రేపటి రైతులకు ఉపయోగకరమైన పనులు చేసేందుకు నిర్ణయాత్మకంగా పనిచేస్తామని తెలిపారు వ్యవసాయ శాఖ మంత్రి తోను ఆర్థిక మంత్రిత్వను జిల్లా ఇన్చార్జి మంత్రితో గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి లా ఆశీస్సులతో గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు మార్కెట్ యార్డ్ ద్వారా నిర్వహించేందుకు పనిచేస్తామన్నారు. రెండో తేదీన రైతులకు కోసం నిర్వహించే ప్రత్యేక బహిరంగ సభ దర్శిలో జరుగుతుందని అన్నదాత సుఖీభవ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తున్నారని అన్నారు. రైతులకు రావాల్సిన సౌకర్యాలు మార్కెట్ యాడ్ ద్వారా తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. మొదటిసారిగా బీసీలకు మార్కెట్ యార్డును కేటాయించడం శాసనసభ్యులు పుత్రుల అశోక్ రెడ్డి పెద్దమనిషి చేసుకొని హామీ ఇచ్చిన మాటను నెరవేర్చాలని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. నాలుగో తేదీన జరుగు ప్రమాణస్వీకారానికి ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు అందుకు తగిన ఏర్పాట్లను కూడా ఏ లోటు రాకుండా చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమంలో 'దద్దాల'

**విశాలాంధ్ర – కనిగిరి :** కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సతీమణి మహబూబ్ ముంతాజ్ ఏరువారుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పదవి విరమణ వేడుకలో గురువారం పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరి రెడ్డి,వై యం ప్రసాద్ రెడ్డి , గాయం బలరాం రెడ్డి , గాయం సావిత్రి, దంతులూరి ప్రకాశం,పులి శాంతి, శిరుప గోవర్ధన్ రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, గాంధ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కటికల వెంకటరత్నం. డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, తమ్మనేడి సుజాత ,పాలక సిద్ధారెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, బొట్టు శ్రీను, నాగమణి, రాచపూడి మాణిక్యరావు, గూడూరి అబ్రహం లింకన్, ఎర్రబల్లి దేవరాజు, రామన బోయిన శ్రీనివాసులు, దేవకి సత్యవతి, చింతం శ్రీను, సైకం ఏడుకొండల రెడ్డి.దాదిరెడ్డి పాల్గొన్నారు.

## సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు**

**విశాలాంధ్ర-సి ఎస్ పురం :** రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు అన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని ఆర్ కె పల్లి, చింతపూడి గ్రామపంచాయతీలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం చేపట్టిన పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా బడికి వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలో తల్లికి వందనం పథకం, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ నగదును లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారని గుర్తు చేశారు త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తారని, రాష్ట్రంలో సామాజిక న్యాయం పాటిస్తూ సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల టిడిపి నాయకులు ఎన్.సి. మాలకొండయ్య, గుంటిమడుగు శ్రీనివాస వర్మ,చావా సుబ్బయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు చావా జయరాములు పాల్గొన్నారు.

## తహశీల్దార్ను కలిసిన టీడీపీ నాయకులు

**విశాలాంధ్ర-సిఎస్పురం :** మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ను గురువారం తహశీల్దార్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల స్థాయిలో రైతులకు ఎదురవుతున్న జాయింట్ ఎల్పీ నెంబర్, పట్టాదార్ పాసుబుక్లు జాప్యం, ఆన్లైన్ ఆలస్యం వంటి సమస్యలు, గ్రీన్ ఫీల్డ్ రోడ్ కు భూములు కోల్పోయి నష్టపోయిన రైతుల సమస్యలను, మండలంలో రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. కలిసిన వారిలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల టిడిపి నాయకులు ఎన్.సి మాలకొండయ్య, పునుగుపాటి రవికుమార్, చావా చంద్రశేఖర్, పావలి తిరుపతయ్య, కుక్కా తిరుపతయ్య, ధనేకుల నాగరాజు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**విశాలాంధ్ర – తర్లుపాడు :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనిపిస్తున్న విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ద్వారా ప్రతిభ నగదు బహుమతులను గురువారం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ తెలిపారు. 10 మంది విద్యార్థులకు 3500 రూపాయల నగదు బహుమతులను అందజేసినట్లు తెలిపారు. వీరిలో మాదాల నాగ సురేష్, మోహన్, శివ ప్రసన్న, మనోజ్, చైతన్య, నిహారిక, పూజిత, ప్రణీత, దివ్య, మహేశ్వరి విద్యార్థులు స్వీకరించారని తెలిపారు.

## వ్యాపార సంస్థల యజమానులు మార్గదర్శకులుగా ముందుకు రావాలి

**కలెక్టర్ జె.వెంకట మురళి**

**విశాలాంధ్ర – బాపట్ల :** పి4 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వాణిజ్య రంగంలో ఆర్థికంగా ఎదిగిన వ్యాపార సంస్థల యజమానులు మార్గదర్శకులుగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి దిశా నిర్దేశం చేశారు.గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్, గ్రానైట్ మైనింగ్,కటింగ్,పాలిషింగ్,చేపలు,రొయ్యల హేచరీలు, చేనేత,రిసార్ట్ యజమానులు, ఐటిసి అధికారులతో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పి4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శకులుగా నమోదుపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలన చేసి పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం తెలుగు సమాజానికి సంబంధించి ప్రపంచంలో ఎక్కడ ఉన్నా అత్యధిక ధనవంతులు 10 శాతం ఎవరైతే ఉంటారో వారు అట్టడుగున ఉన్న 20 శాతం నిరుపేదలను అట్టడుగు స్థాయి నుండి పైకి తీసుకురావలనే లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయం అందించే వారిని మార్గదర్శకులని,సహాయం పొందే వారిని బంగారు కుటుంబాలని పిలవబడుతుందన్నారు.బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ చేసి వారి ద్వారా మార్గ నిర్దేశం చేయడమైనదన్నారు. ఎవరైతే ఆర్థికంగా నలిగిపోతున్నారో వారి అందరిని పేదరికం నుండి బయట పడేయడానికి ప్రభుత్వం కల్పించిన మంచి అవకాశం అన్నారు. దీనిలో అందరమూ భాగస్వాములై పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ను నిర్మించాలన్నారు.బాపట్ల జిల్లా పూర్తిగా వ్యవసాయం పై ఆధారపడిన జిల్లా అని ఆయన తెలిపారు. జిల్లాలో మధ్యతరగతి, పేదరికంలో ఉన్నవారు ఎక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్కడ బలవంతం లేదని,ఇలాగే చేయాలి అనే విధానం ఏమీ లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బాపట్ల జిల్లాలో నియోజకవర్గానికి సుమారు 10 వేలు బంగారు కుటుంబాలు చొప్పున 6 నియోజకవర్గాలకు గాను 60 వేల బంగారు కుటుంబాల నమోదుకు లక్ష్యంగా ఇచ్చారని ఆయన తెలిపారు.జిల్లాలోని చెరుకుపల్లిలో యానాది కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఆ కుటుంబాలకు రూ.65 వేలు సొంత డబ్బులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఆ కుటుంబంలోని వారికి డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించడం జరిగిందని,వారి జీవనోపాధికి ప్రభుత్వం ద్వారా రుణాలు మంజూరు చేయడమైనదని ఆయన తెలిపారు.ఈ రకంగా మార్గదర్శకులు వారి పరిధిలో చదువుకొని ఉన్న వ్యక్తులకు ప్రభుత్వం అందించే నైపుణ్యత అభివృద్ధి శాఖ ద్వారా శిక్షణ తరగతులు ఇప్పించడానికి దోహదపడి,వారికి జీవనోపాధి అవకాశాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ సంస్థల యజమానులు వారు బంగారు కుటుంబాలకు ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తారో తెలుపవలసిందిగా జిల్లా కలెక్టర్ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్,సిపిఓ షాలేం రాజు,పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు,పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి పాల్గొన్నారు.

# జగన్ నెల్లూరు పర్యటనలో ప్రభుత్వ ఆంక్షలు దారుణం

**దద్దాల నారాయణ యాదవ్ విమర్శలు**

**విశాలాంధ్ర - కనిగిరి :** కనిగిరి నియోజకవర్గ వైయస్సార్ సిపి ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనపై ప్రభుత్వం విధించిన ఆంక్షలుపై గురువారం ఆయన ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలలో పర్యటిస్తున్నారంటే కూటమి ప్రభుత్వం ఎందుకంత భయపడుతుందో అర్థం కావటం లేదని ఆయన మండిపడ్డారు. వైయస్సార్ సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల వద్దకు వెళు తున్నాడంటే ప్రభుత్వం భయపడిపోతోందని వైఎస్ జగన్ ఎక్కడ పర్యటనకు వస్తున్నారన్నా జనాన్ని రాకుండా అడ్డుకోవడం ఎంతవరకు న్యాయమన్నారు. జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన సందర్భంగా జేసిబిల ద్వారా గుంతలు తీయటం, ముళ్ళ కంచెలు వేసి జనాలను రాకుండా అడ్డుకోవడం సరికాదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అనుకూరిస్తున్న తీరుపై రాబోయే రోజుల్లో తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ సిపిని లేకుండా చేయాలని వైయస్సార్ సిపి ఎమ్మెల్యేలు మంత్రులపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు భయపడరని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక అవినీతిలో కూరుకుపోయి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పరిపాలన కూడా చేసుకోలేని పరిస్థితికి ప్రజలే తెస్తారన్నారు. ఒక ప్రత్యేక యాప్ ని తీసుకొస్తున్నామని వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అన్యాయం జరిగితే అందరి చిట్టా అందులో పెడతామని అన్నీ కౌంట్ అవుతాయని తెలిపారు. అధికార పార్టీ నేతలు చేస్తున్న అన్యాయాలు మర్చిపోకుండా ఎప్పటికప్పుడు యాప్‌లో భద్రపరుస్తామని తెలిపారు. అధికార మార్పిడి జరిగాక ఎలాంటి శిక్షలు వేయాలో ప్రజాస్వామ్యబద్ధంగానే వేస్తామని ఆయన అన్నారు.

## 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలి

**రేపు ఒంగోలులో ధర్నా : ఫ్యాప్టో**

**విశాలాంధ్ర-సిఎస్ పురం :** పిఆర్‌సిని వెంటనే నియామకం చేసి, 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిల చెల్లింపు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో 2వ తేదీన ఒంగోలులో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఏపిటిఎఫ్ సిఎస్‌పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జె యస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ పిలుపునిచ్చారు. ఎంఈఓ-1 పోస్టులను కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులను నుండి మాత్రమే నియమించడం ఇచ్చిన జీవోను ఫ్యాప్టో తీవ్రంగా వ్యతిరేకిస్తుందని జడ్పీ గవర్నమెంట్ మేనేజ్మెంట్ నుండి సంయుక్త సీనియార్టీ ప్రాతిపదిక నియమించాలని, పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్‌లో కారుణ్య నియామకాలు చేపట్టాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల గ్రాట్యుటీ లీవ్ ఎన్కాష్మెంట్, జిఐఎస్ బిల్లులు చెల్లించాలని వారు కోరారు. పై డిమాండ్ల కోసం జరిగే ధర్నాలో ఉపాధ్యాయులు విరివిగా పాల్గొనాలని వారు కోరారు.

## ఏ.కే.యూ పీ.జీ. మూడో సెమిస్టర్ ఫలితాలు

**విశాలాంధ్ర-ఒంగోలు :** ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో గల పీ.జీ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఏ.కే.యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తదితరులు గురువారం సాయంత్రం విడుదల చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 1037 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, వారిలో 929 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 770 మంది విద్యార్థినీ,విద్యార్థులు 82.8 శాతం మేరకు ఉత్తీర్ణత సాధించినట్లు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు విలేకర్లకు తెలియ జేశారు. ఈ ఫలితాలలో హిస్టరీ, ఎకనామిక్స్, స్థాటిస్టిక్స్ తదితర విభాగాలలో పరీక్షలు వ్రాసిన విద్యార్థులు నూరు శాతం పాసయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సి.ఈ ప్రొఫెసర్ సోమ శేఖర,ఏ.సి.ఈ డాక్టర్ ఏ. భారతీ దేవి, పీ.జీ కో ఆర్డినేటర్ (నాన్ కాన్ఫిడెన్షియల్ ) డాక్టర్ ఆర్.శ్రీనివాస్, ఏసిఈ సహాయకులు డాక్టర్ ఎన్. సురేష్, పరీక్షల విభాగం పర్యవేక్షకులు సూడా శివరామ్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయండి

**విశాలాంధ్ర-పెద్దదోర్నాల :** ఆగస్టు నెలలో జరుగు సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని, సీపీఐ మండల కార్యదర్శి విశ్వరూప ఆచారి తెలియజేశారు. గురువారం మండల కేంద్రంలో దోర్నాల్లో సీపీఐ నాయకులు విశ్వరూప ఆచారి, పూర్ణ కంటి తిరుమలయ్య, సీపీఐ నాయకులు పెద్ద దోర్నాల మండల కేంద్రమైన దోర్నాలోని నటరాజ్ సెంటర్ నందు తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర మహాసభలు. ఆగస్టు 28వ మహాసభల కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆగస్టు నెలలో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని సీపీఐ నాయకులను, రైతు సంఘం నాయకులను, కార్మికులను కలుసుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఈ మహా సభల్లో పాల్గొనాలని ఆహ్వానం అందించారు.ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

## జగన్‌ను కలిసిన గుడిపాటి పల్లి ఎంపీటీసీ



**విశాలాంధ్ర-వెలిగండ్ల :** బుధవారం తాడేపల్లి వైసిపి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డిని వెలిగండ్ల మండలం గుడిపాటి పల్లికి చెందిన ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్, ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డితో కలిసి జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మాట మీద నిలబడే వ్యక్తిని అధికారం ఉన్న లేకపోయినా ప్రజల కొరకు ప్రజల కోసం నిరంతరం తపిస్తున్న వ్యక్తిని నాటికి నేటికి చెరగని ముద్ర జగనన్నదని వారు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించి ప్రజల హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్‌కు 83 మంది తరలింపు

**విశాలాంధ్ర - కనిగిరి :** కనిగిరి నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పర్య వేక్షణలో నిర్వహించబడిన మెగా ఉచిత వైద్య శిబిరంలో ఎంపికైన వృద్ధులను కంటి ఆపరేషన్ నిమిత్తం గురువారం 3వ విడతగా 83 మంది వృద్ధులు తరలివెళ్లారు. జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి హాస్పిటల్ (పెదకాకాని), జిల్లా అంధత్వ నివారణ సంస్థల సంయుక్త సహకారంతో ఈ నెల 19న జరిగిన కంటి వైద్య శిబిరంలో ఎంపికైన రోగులు స్థానిక అమరావతి గ్రౌండ్స్ నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు వాహనాల్లో శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. రోగులకు అసౌకర్యం కలగకుండా భోజనం, బస్సు సదుపాయం తదితర సౌకర్యాలను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సమకూర్చారు. ఆపరేషన్ అనంతరం వారు శనివారం రోజున తిరిగి కనిగిరి చేరనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జననీ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

**విశాలాంధ్ర-కొమరోలు :** పట్టణంలోని సినిమా హాలు సమీపంలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నా సంఘటన కొమరోలు జరిగింది. అన్నమయ్య జిల్లాకు చెందిన ఓ ప్రేమ జంట 8 నెలల క్రితం వివాహం చేసుకొని కొమరోలు లోని నివాసం ఉంటున్నారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు కారణంగా మనస్థాపానికి గురై భర్త ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

## సమాచార హక్కుపై అవగాహన

**విశాలాంధ్ర-సంతనూతలపాడు :** మండలంలోని పి.గుడిపాడు గ్రామ సచివాలయం నందు గురువారం సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమాచార హక్కు చట్టంపై పిఓ అప్పి లేటే అథారిటీ సమాచార హక్కు చట్టంలో నిబంధనలపై సచివాలయం కార్యదర్శి జ్యోతి వివరించారు. ప్రభుత్వంపై ప్రజలకు ఈ చట్టం ద్వారా మెరుగైన అభివృద్ధికి పాలన పారదర్శకత లభిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి రవికుమార్ సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

**విశాలాంధ్ర-ముండ్లమూరు :** స్వయం సహాయక సంఘాల వద్ద మొండి బకాయిల వసూళ్లపై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని స్త్రీ నిధి మేనేజర్ పవన్ కళ్యాణ్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం గ్రామ సంఘ సహాయకులతో సమావేశం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామ సంఘ పరిధిలో సిఐఎఫ్ 35 లక్షల, ఉన్నతి 65 లక్షలు, స్త్రీ నిధి 13 లక్షలు బకాయిలు పేరుకు పోయాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఎం ఎం హనుమంతరావు, సీసీ సుచంద్ర, రత్నకుమారి, వెంకాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

**విశాలాంధ్ర - గిద్దలూరు :** గిద్దలూరు పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న 45 మంది విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్స్‌ను కళాశాల ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ దాతల ద్వారా సేకరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. గిద్దలూరు పట్టణానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సోసైటీ గౌరవాధ్యక్షులు హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి 5 వేల రూపాయలు ఖర్చు చేసి 10 మంది విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్స్‌ను కళాశాల ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ చేతుల మీదుగా గురువారం నాడు పంపిణీ చేశారు. దాత పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. పాఠశాల చైర్మన్ సయ్యద్ రసూల్ ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, పీరయ్య పాల్గొన్నారు.

# క్వాంటం రీసెర్చ్‌పై క్విస్, క్యూరేస్ మధ్య ఒప్పందం

**విశాలాంధ్ర-ఒంగోలు :** సరికొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడం, కొత్త ఆవిష్కరణలు చేసి, దాని తాలుకూ రీసెర్చ్ సెంటర్లను నెలకొల్పడంలో ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎప్పుడూ ముందు ఉంటుంది. దీనిలో భాగంగా ప్రస్తుతం ఎమర్జింగ్ టెక్నాలజీ క్వాంటం టెక్నాలజీలో పరిశోధనలు, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లే విధంగా న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ క్వాంటం రిసెర్చ్ సెంటర్ "క్వాంటం రీసెర్చ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ "తో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఒప్పందం కుదుర్చుకుంది. క్వాంటం కంప్యూటింగ్, పోస్ట్ క్వాంటం క్రిప్టోగ్రఫీ, క్వాంటం సెన్సింగ్, క్వాంటం కమ్యూనికేషన్, ఏఐ ఇంటిగ్రేషన్ తదితర అంశాల్లో సంయుక్తంగా పరిశోధన చేసేందుకు రెండు సంస్థలు మధ్య ఎంవోయూ జరిగినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి తెలియజేశారు. ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడు తుందని క్విస్ ఇంజనీరంగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అన్నారు. ఈ ఎంవోయూ కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ ప్రొఫెసర్ జాఫర్ పాల్గొన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోకరమైన ఎంవోయూ అది అని ఆయన అభిప్రాయపడ్డారు.

## మందకృష్ణను సన్మానించిన సాల్మన్ రాజ్

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ కనిగిరికి వచ్చిన సందర్భంగా వెలిగండ్ల సింగిల్ విండో డైరెక్టర్ యద్దనపూడి సాల్మన్ రాజ్ ఘనంగా ఆయనను సన్మానించారు. గురువారం కంభం నుండి కందుకూరు వెళుతున్న క్రమంలో మందకృష్ణను సింగిల్ విండో డైరెక్టర్ కనిగిరి నందు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు మీ కృషి ఫలితంగానే మాకు ఈ పదవులు దక్కాయని ఆయనకు తెలిపినట్టు అందుకు మందకృష్ణ మీరు ఎమ్మార్పీఎస్‌తో కలిసి నడవండి మీ వెంట నేను ఎమ్మార్పీఎస్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నట్లు తెలిపారు ప్రభుత్వం మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తుందని అందుకు ఇదే నిదర్శనమని మందకృష్ణ తెలిపినట్లు సాల్మన్ రాజ్ తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాలికలకు క్రీడా సామగ్రి పంపిణీ

రాచర్ల ఎస్సై ఔదార్యం

విశాలాంధ్ర - గిద్దలూరు : విజ్ఞానం అందించే చదువుతోపాటు శారీరక ప్రశాంతత దృఢత్వాన్ని కలిగించే క్రీడలు సైతం సమాన ప్రాతిపదికన సమయాన్ని కేటాయించి ఉదుదుకుల జీవితాన్ని జయించేలా సిద్ధం కావాలని రాచర్ల ఎస్సై కేజీబీవీ బాలికలతో అన్నారు. గురువారం రాచర్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుకుంటున్న బాలికలకు రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు తమ సొంత నిధులతో క్రీడా సామాగ్రిని స్థానిక పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ బాలికలు చదువుపై నివాసం చేసి నిర్దిష్టమైన లక్ష్యాన్ని మనసులో స్థిరపరిచి దానికనుగుణమైన విధానంలో చదువును కొనసాగించాలన్నారు నేడు బాలికలకు లభిస్తున్న స్పోర్ట్స్ కూడా ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి వచ్చేలా కష్టపడి క్రీడల్లోనూ ఇష్టపడి చదువులో రాణించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి గిరిధర్ శర్మ పాఠశాల ప్రత్యేక అధికారిని డి.మాలకొండమ్మ రాచర్ల ఏఎస్ఐ వై.ఆదిశేషయ్య పోలీసులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలోని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న 26 గ్రామపంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గం గురువారం స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులుగా మన్నం శ్రీను, ఉపాధ్యక్షులుగా సిరిపురపు పిచ్చయ్య, సెక్రటరీగా పందిటి వెలుగొండయ్య, ట్రెజరర్‌గా గుంటకల వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీగా కప్పల ఆంజనేయులు, ఆర్గనైజర్‌గా ఆంధ్రా నరసింహులు, గౌరవ అధ్యక్షులుగా చిరుగూరి పేరయ్య, ప్రధాన కార్యదర్శిగా యద్దనపూడి ఆశిష్ కుమార్ ,గౌరవ ఉపాధ్యక్షుడిగా కొక్కెర వెంకటేశ్వర్లు, ఉప ప్రధాన కార్యదర్శిగా చాతరాసి సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులను ఏపీఓ బులెన్న రావు కార్యాలయ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు అభినందనలు తెలిపారు.

## ఘనంగా కమల మాల్ ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందుల
- సందడి చేసిన సినీ నటి అనసూయ

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని స్థానిక ఎస్వికేపి డిగ్రీ కళాశాల రోడ్డులో నూతనంగా నిర్మించిన కమల మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జబర్దస్త్ యాంకర్ ప్రముఖ సినీ నటి అనసూయ హాజరై అభిమానుల మధ్య సందడి చేశారు. ఈమెను చూసి ఎందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా కమల మాల్ అధినేతలు పెనుగొండ కేశవ రావు, పవన్ కుమార్ లు మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా వస్త్ర వ్యాపార రంగంలో తమకు అనుభవం ఉందని అన్నారు. పశ్చిమ ప్రకాశం లోని ప్రజలు ఇప్పటి వరకు ఎలా అయితే ఆదరించారో ఇకనుండి కూడా అలాగే భవిష్యత్తులో కూడా ఆదరించాలని వారు విజ్ఞప్తి చేశారు. వినియోగదారుల అభిరుచి మేరకు మా మాల్ లో అన్ని తరగతుల వారికి అన్ని రకాల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలపాటి వెంకట రెడ్డి, నియోజక వర్గ టీడీపీ పోలు మేనేజ్మెంట్ ఇంచార్జి కందుల రామిరెడ్డి,వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ ఏ. సురేష్, నియోజక వర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, సిపిఐ నాయకులు అందె నాసరయ్య, నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు తదితర ప్రముఖులు హాజరయ్యారు. నూతన మాల్‌ను ప్రారంభించిన కేశవ రావుకు ఆర్యవైశ్య అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, వైసిపి ఇంటలెక్చువల్ విభాగం రాష్ట్ర సెక్రెటరీ,ఎమ్ ఎస్ ఎం ఈ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్ తో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు సీఐ పి.సుబ్బారావు ఆధ్వర్యంలో ఎస్ఐలు సైదాబాబు పాల్గొన్నారు.

## 4న మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు కొమరోలు మండలం నుండి ప్రజలు ఆగస్టు 4వ తేదీ గిద్దలూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహించు మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాల్లో నేను వైచేర్మెన్ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారోత్సవం చేస్తున్నానని కొమరోలు మండలం రాజుపాలెం మాజీ ఎంపీటీసీ టిడిపి నాయకులు ఓబుల్ రెడ్డి తెలిపారు కావున గిద్దలూరు నియోజకవర్గంలోని కొమరోలు మండలం టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని తనకు ఆశీస్సులు అందజేయాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఓబుల్ రెడ్డిలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మరో ఇద్దరు మంత్రి డోలాభాలవి ఆంజనేయ స్వామి గొట్టిపాటి రవికుమార్ తోపాటు ప్రకాశం జిల్లాలోని శాసనసభ్యులు అందరూ పాల్గొన్నట్లు ఆయన ఒక ప్రకటనలు తెలిపారు.

## కేజీవీబీ పాఠశాలకు కుర్చీలు వితరణ

విశాలాంధ్ర-పామూరు రూరల్ : విద్యకు పేదరికం అడ్డుకాకూడదన్న ధ్యేయంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు పందిటి హరీష్ అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పదివేల రూపాయలు విలువ చేసే 20 కుర్చీలను పందిటి హరీష్ బహుకరించారు. ప్రిన్సిపాల్ కటకం సజన మాట్లాడుతూ పేద విద్యార్థులు అభ్యసిస్తున్న పాఠశాలకు దాతల సాయం అభినందనీయమని హరీష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెసల నరసింహ, సోమిశెట్టి శ్రీనివాసులు, సోమిశెట్టి లక్ష్మీనారాయణ ఐటిడిపి కోఆర్డినేటర్ పొనుగంటి చలపతి పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం అభినందనీయం

ఎంఈఓ-1 పి.కోటిరెడ్డి, ఎంఈఓ-2 జి కరుణ కుమారి

విశాలాంధ్ర-పామూరు : స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం అభినందనీయమని మండల విద్యాధికారులు పి.కోటిరెడ్డి, జి.కరుణ కుమారిలు అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీ నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం ప్రారంభించారు. కోటిరెడ్డి, కరుణ కుమారిలు మాట్లాడుతూ మొక్కలు నాటి పరిరక్షించాలిసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందరం మొక్కలు నాటడం పచ్చని పుడమిని భావి తరాలకు అందిద్దాం అన్నారు. స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ ఇషాక్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు మచ్చ ఖాజా హుస్సేన్, ఖాదర్ వలీ, రహిమాన్, ప్రసాద్, గుత్తి కొండయ్య పాల్గొన్నారు.

## జగన్‌కు ఫ్లోరైడ్ సమస్యపై సర్పంచ్ వినతి

విశాలాంధ్ర -వెలిగండ్ల : కనిగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉన్నది ఈ సమస్య వల్ల ప్రజలు పెద్ద చెర్లోపల్లి మండలం హనుమంతునిపాడు కనిగిరి పరిసర ప్రాంతాలలో ఫ్లోరైడ్తో అనేకమంది కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారని కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బుధవారం వైసిపి క్యాంపు కార్యాలయం తాడేపల్లి నందు కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ దంతాల నారాయణ యాదవ్ ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డితో కలిసి ఆయన జగనన్నకు సమస్యలతో కూడిన అర్జీని అందజేశారు. పెద్ద చెర్లోపల్లి ,హనుమంతుని పాడు, కనిగిరి పరిసర ప్రాంతాలకు వెలుగొండ ప్రాజెక్టు నీటిని అందించినట్లయితే ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్ నుండి బయట పడతారని ఈ ప్రాంత ప్రజలు కాళ్లు కీళ్లు వంకర్లు బాధ తప్పుతుందని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కుక్కల బెడదతో అల్లాడుతున్న జనం

విశాలాంధ్ర -కంభం : కంభంలో కుక్కల బెడద ఎక్కువగా ఉండటంతో ప్రజలుభయం గుప్పిట్లో గడుపుతున్నారు. కంభం, కందులాపురం, హజరత్ గూడెం మేజర్ పంచాయితీల ఉమ్మడిగా కంభం పట్టణం ఏర్పడి ఉంది. వీధికుక్కలు వాహనదారులపై, పాదచారులపై నిత్యం దాడులు చేయటంతో చాలామంది గాయాలపాలై ఆసుపత్రుల వెంబడి తిరుగు తున్నారు.వీటి కుక్కలు రెచ్చిపోతున్నాయి. కంభం పట్టణంలో కుక్కలు గుంపులు గుంపులు ఉండి ఒక్కసారిగా పాదచారుల పై దాడులు చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. స్కూల్ పిల్లలు, వృద్ధులు ఒంటరిగా వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సివస్తుందని బాధితులు చెబుతున్నారు. రాత్రి,పగలు తేడాలేకుండా కుక్కలు హడలెత్తిస్తున్నాయి. రోడ్డుమీద అడుగు పెట్టాలంటే భయపడుతున్నారు. వాహనాలపై వెళుతున్నవెంబడిపడుతున్నయని ప్రజలు వాపోతున్నారు. వర్ష కాలం ఉండటంతో రేబిస్ సోకినాకుక్కలు ఉన్నాయి. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - కొమరోలు : మండలంలోని రెడ్డిచెర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శ్రీనివాసులు తెలిపారు. మరమ్మతుల కారణంగా మండలంలోని భావాపురం, మూలపల్లి, పామూరుపల్లి, మిట్టమీదపల్లి, ఎర్రపల్లి, మల్లారెడ్డిపల్లి, గోనేపల్లి, రెడ్డిచెర్ల గ్రామాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుం దాని మండల ఏఈ శ్రీనివాసులు ఒక ప్రకటన తెలిపారు.

# ఏల్చూరులో 'సుపరిపాలన తొలి అడుగు'

**విశాలాంధ్ర - సంతమాగులూరు :** అభివృద్ధి కార్యక్రమాలు,సూపర్ సిక్స్ పథకాలతో కూటమి ప్రభుత్వం దూసుకుపోతుందని సంతమాగులూరు ఏఎంసీ ఛైర్మన్ తేలప్రోలు రమేష్ చెప్పారు.ఏల్చూరులో జరిగిన సుపరిపాలన తొలి అడుగులో రమేష్ పాల్గొన్నారు.మండల టీడీపీ నాయకులు దుద్దేల చిన్న గాలెయ్య నాయకత్వంలో మాబునగర్,సినిమా హాలు వీధుల్లో ఇంటింటికీ టీడీపీ ప్రోగ్రాం చేపట్టారు.తొలుత టీడీపీ, జనసేన,బీజేపీ శ్రేణులు ఆధ్వర్యంలో ఏఎంసీ ఛైర్మన్ రమేష్‌కు ఘన స్వాగతం పలికారు.ఈసందర్భంగా రమేష్ స్థానిక నేతలతో కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.సూపర్ సిక్స్ పథకాల్లో ఉచిత దీపం,తల్లికి వందనం అందాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా పథకాలు అందకపోతే గ్రామ సచివాలయంలో ఉద్యోగ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే అన్నదాత సుఖీభవ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు కూడా సీఎం చంద్రబాబు ఆగస్టులో ప్రారంభించనున్నారు. ఏల్చూరు పరిసర ప్రాంతాలలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు 132కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రభుత్వం స్థలం కొనుగోలు చేసినట్లు తెలిపారు.

గ్రామంలో తాగునీటి అవసరాల నిమిత్తం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో శుద్ధజల కేంద్రం ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా తాగునీరు అందిస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు నక్కా వెంకటేశ్వర్లు, నక్కా చిన్న సాంబయ్య, తాత్కాలితం దేశింగరాజు,డక్కా హనుమంతరావు,నారదాసు హరిబాబు, వల్లెం నాసరయ్య,ముస్లిం, వడియ రాజుల,మహిళలు పాల్గొన్నారు.

## అమ్మా..నేను మీ కలెక్టర్ మాట్లాడుతున్నా...

### - ఫిర్యాదుదారులకు ఫోన్ చేసిన కలెక్టర్

**విశాలాంధ్ర - బాపట్ల :** అమ్మా..నేను మీ కలెక్టర్ మాట్లాడుతున్నా మీరు ఇచ్చిన ఫిర్యాదు పరిష్కారం అయ్యిందా...అంటూ కలెక్టర్ జె.వెంకట మురళి ఫిర్యాదుదారులకు స్వయంగా ఫోన్ చేసి వారి సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.గురువారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార విభాగం (పీజీఆర్ఎస్) సెల్‌లోకి వెళ్లి అధికారుల పనితీరును ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో ప్రతి అర్జీకి పరిష్కారం కావాలని,అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు.రెవెన్యూ,పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలపై వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఆయన,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే పీజీఆర్ఎస్ సమర్థంగా, పారదర్శకంగా పనిచేయాలన్నారు.

## 'నామన'కు జన్మదిన శుభాకాంక్షలు

**విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :** బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాపట్ల పట్టణం చీలు రోడ్డులోని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ జనసైనికులు,జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసి బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి జిల్లా అధ్యక్షులు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్, ముక్కామల శివ, యార్లగడ్డ లక్ష్మీనారాయణ,బాపట్ల రూరల్ మండలం అధ్యక్షులు దాసరి యేసుబాబు, పిట్టలవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు,జిల్లెల్లమూడి గ్రామపార్టీ అధ్యక్షులు వేల్పూరి నాగరాజు,త్రిమెన్ కమిటీ సభ్యు లు నంగనం సుబ్బరాజు, వీర మహిళా తోట కోటేశ్వరి,తిరుమలశెట్టి హనుమయ్య,కొక్కిరాల రాజేంద్ర, షేక్ కరీముల్లా,షేక్ మున్నా,బడే అంకమ్మరావు,సయ్యద్ అన్సారి, షేక్ రఫీ,షైక్ జహీర్,బెజ్జం బాబు,మెండు నాగ కిషోర్,ఇమడాబాత్తుని సుధాకర్, జాకీర్ హుస్సేన్,కాటూరి రాత్నకుమార్, నామన శ్యామ్ కుమార్, గంట నాగమల్లేశ్వరరావు, చింత వంశీ,కార్తీక్,సిహెచ్ సత్యనారాయణ,సిహెచ్ సాయి మురళి,గజ్జె వెంకటేష్,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే జైలు

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**విశాలాంధ్ర - చీరాల టౌన్ :** మద్యం సేవించి వాహనం నడిపే వారిని ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు.చీరాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 10 మందికి చీరాల సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి కాత్యాయని మూడు రోజుల జైలు శిక్ష విధిస్తు గురువారం తీర్పు వెలువరించారు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఉత్తర్వుల మేరకు చీరాల డిఎస్పీ మోయిన్ సూచనలతో చీరాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన పి. శివయ్య, కె.రత్తయ్య, జీ.జాలయ్య, ఎల్.శ్రీనివాసరావు, జీ.పిచ్చయ్య,దూదేకుల శివకృష్ణ,ఎస్.బాలాజీ,పి.నాగార్జున (36), పి.సుభాని,ఎమ్.శ్రీనివాసరెడ్డిలపై కేసులు నమోదు చేశారు.వారిని గురువారం చీరాల సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి కాత్యాయని ఎదుట హాజరు పరచగా మూడు రోజులు జైలు శిక్ష విధించారు.పట్టుబడిన వారు మొదటిసారి నేరం చేసినందున వారిలో మార్పు తీసుకువచ్చే ఉద్దేశంతో జైలు శిక్ష క్రింద మూడు రోజులపాటు స్వచ్ఛందంగా కోర్టు పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు.కోర్టు ఆదేశాలను పాటించని వారికి 15 రోజుల రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబో మన్నారు. పోలీస్ అధికారులను,సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## అక్రమ లే అవుట్‌లు క్రమబద్ధీకరణ

### -మునిసిపల్ కమిషనర్ సాంబశివరావు

**విశాలాంధ్ర - రేపల్లె :** రేపల్లె మున్సిపాలిటీ పరిధిలో లే అవుట్లు వేసిన డిపాజిటర్లు భూమి యజమానులు వారి లేఅవుట్ స్థల యజమానులు ముందుగా వారి యొక్క అనధికారిక లే అవుట్‌లను 24 అక్టోబర్ లోపు క్రమబద్ధీకరించుకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే.సాంబశివరావు తెలిపారు.అనుమతించబడిన లైసెన్స్ సర్వేయర్లు,లేదా లైసెన్స్ ఇంజనీర్లు లైసెన్సుడ్ ఆర్కిటిక్ లచే అనాధికారిక లేఅవుట్‌లో ఉన్న మీ స్థలముల ప్లాట్లు తయారు చేయించుకుని అపరాధ రుసుముతో 10 శాతం లేదా పదివేల రూపాయలుకు తగ్గకుండా చెల్లించి 26 జూలై20 25 నుంచి 90 రోజులు లోపు అనగా 24 అక్టోబర్2025 లోపు సంబంధిత యాజమాన్యపు హక్కు పత్రములు ప్లానులతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని,కార్యాలయ సిబ్బంది తనిఖీ చేసిన తదుపరి మిగిలిన అపరాధ రుసుము 14శాతం ఓపెన్ స్పేస్ చార్జీలు చెల్లించి మీ స్థలములను క్రమబద్ధీకరించు కోవాలని కమిషనర్ తెలిపారు.కావున అనధికారిక లేఅవుట్లు ప్లాట్లు యజమానులు వారి ప్లాట్లను క్రమబద్ధీకరించు కొనుటకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమబద్ధీకరించుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### రేపల్లె మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టమంగ



**విశాలాంధ్ర - రేపల్లె :** రేపల్లె పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని రేపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగ అన్నారు. గురువారం రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఏజెండాలో పొందుపరిచిన 32 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ కట్ట మంగ అధ్యక్షతన కౌన్సిల్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్, పురపాలక సంఘానికి మంజూరు చేయించిన రూ.2.50 కోట్లు నిధులతో పట్టణంలోని వివిధ వార్డులలో డ్రైనేజీ,సిసి రోడ్లు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వైస్ చైర్మన్ విశ్వనాధ్ గుప్త తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సత్య ప్రసాద్‌కు కౌన్సిల్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఏజెండాలో పొందుపరిచిన 32 అంశాలను ఎటువంటి చర్చ లేకుండా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కే.సాంబశివరావు,మేనేజర్ శివప్రసాద్,డిఈఈ మధుసూదన్‌రావు,శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు,ఏఈ జాన్ శామ్యూల్,మున్సిపల్ ఆర్వో రత్నాంజలి,కౌన్సిల్ సభ్యులు కో- ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## రేపు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం

**విశాలాంధ్ర - చీరాల టౌన్ :** స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా,పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు,ట్రేడ్ యూనియన్లు,పేద మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 5న జరుగు నిరసన ధర్నాలను జయప్రదం చేయాలని నిర్ణయించినట్లు ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల శామ్యూల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు,ట్రేడ్ యూనియన్లు నాయకులందరూ ఈనెల 2వ తేదీన చీరాల ఓవర్ బ్రిడ్జి కింద గల సీనియర్ సిటిజన్ ఆఫీసు (ముత్యాలపేట )లో ఉదయం 10 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ దేవంగా కార్పొరేషన్ చైర్మన్,వైయస్ ఆర్ పార్టీ నాయకులు బీరక సురేంద్ర,చీరాల నియోజకవర్గ సాధనసమితి నాయకులు శీలం రవి కుమార్,బిసి ఫెడరేషన్ నాయకులు,మాజీ సర్పంచ్ ఊటుకూరు వెంకటేశ్వర్లు,దామర్ల శ్రీకృష్ణ,చేనేత జనసమాఖ్య నాయకులు మాచర్ల మోహన్‌రావు,కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు,సీపీఐ చీరాల నియోజకవర్గ సహాయ కార్యదర్శి కోలా వీరాంజనేయులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలేరమ్మ, ఊర అంకమ్మ తల్లి వార్షికోత్సవాలు

**విశాలాంధ్ర - యద్దనపూడి :** మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో పోలేరమ్మ తల్లి,శ్రీ ఊర అంకమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలను అర్చకులు నారాయణ శ్రీనివాసాచార్యులు ఘనంగా నిర్వహించారు.గ్రామ దేవత పోలేరమ్మ తల్లి,శ్రీ ఊర అంకమ్మ తల్లి అనంత వార్షిక కార్యక్రమాలు, నిర్వహించారు.ప్రాతః కాల,సేవ విశ్వక్సేన పుణ్యాహ మండపారాధనలు,మూలమూర్తుల విశేష కుంకుమ పుష్ప అర్చనలు జరిపి,భక్తులకు ఘన ఆశీర్వచనలు ఇచ్చి తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు.మహిళలు అమ్మవార్లకు పసుపు కుంకుమ చీర రవిక గాజు పూస మంగళ ద్రవ్య సారెలు సమర్పించి మృక్కులు చెల్లించుకు న్నారు. భక్తుల సహాయ సహకారాలతో విశేష అన్న సంతర్పణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,జంపని మోహనరావు జంపని వాసు,జంపని శ్రీనివాసరావు పాల్గొని నిర్వహణ బాధ్యతలు నిర్వహించారు.

## గుడ్,బ్యాడ్ టచ్‌పై అవగాహన

విశాలాంధ్ర - కొరిశపాడు : గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులు అవగాహన కలిగిఉండాలని చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై హరిబాబు తెలిపారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు,చీరాల డిఎస్పీ మొయిన్ సూచనలతో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం గురువారం కొరిశపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శక్తి యాప్,గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళా సంబంధిత నేరాలు,బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలు,సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రద్ధగా వినడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎస్సై హరిబాబు మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచంలాంటి దని,జిల్లాలోని ప్రతి ఒక్క మహిళ వారి మొబైల్‌లలో నిక్షిప్తం చేసుకోవాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.పోలీస్ సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు శక్తి వాట్సాప్ నెంబర్ 7993485111ను కూడా అందు బాటులోకి తేవడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నెంబరుకు వీడియో కాల్ లేదా వాయిస్ కాల్ లేదా మేసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళతాయన్నారు. వెంటనే శక్తి బృందాలు స్పందించి ఆపదలో ఉన్న మహిళ వద్దకు చేరుకొని సహాయం అందించడం జరుగుతుందన్నారు.24/7 అందుబాటులో ఉంటుందని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు 100/112,1098,181,1930,1972 ల గురించి కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్,చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం సభ్యులు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రేమ్‌చంద్ జయంతి

విశాలాంధ్ర - వేటపాలెం : జీవితం సమస్యలలో ఉందని,జీవించడాన్ని ఆపివేయకుండా ముందుకు సాగిపోవాలన్న తపన కలిగి ఉండటమే జీవితం అన్న హిందీ నవలా చక్రవర్తి మున్షీ ప్రేమచంద్ జయంతిని జిల్లా పరిషత్ హైస్కూల్ పందిళ్ళపల్లిలో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తలమల దీప్తి అన్నారు.గురువారం ప్రేమ్ చంద్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి పూలమాలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా హెచ్ఎం, హిందీ ఉపాధ్యాయులు శంఖం లలిత పరమేశ్వరి,బుద్ధి ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ వారి రచనలు స్వాతంత్ర్యోద్యమానికి స్ఫూర్తిదాయకంగా నిలిచా యని,సమాజంలోని అన్యాయాలను తీవ్రంగా ఖండించారని,జాతీయాలను ఎక్కువగా ఉపయోగించారని,చిన్న పదంలో సముద్రమంత అర్థాన్ని తెలియ చేస్తూ రచన శైలిలో కొత్త ఒరవడిని సృష్టించారని,మనస్సుకు హత్తుకునేలా వారి రచనలు ఉండేవని,సాహిత్యానికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు.

### ఎస్టీ బాలుర గురుకుల

# పాఠశాలకు భవన నిర్మాణానికి నిధులు

**- రూ5.30 కోట్లు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం**

విశాలాంధ్ర - పర్చూరు : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో పర్చూరు మండల కేంద్రంలో ఎస్టీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థుల వసతి గృహ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు నూతన భవన నిర్మాణానికి 5.30 కోట్లు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తరులు జారీ చేసింది. గత వైసీపీ పాలనలో విద్యార్థులు శిథిలా వస్థకు చేరిన భవనంతో తీవ్ర ఇబ్బందులకు గురైన నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవతో నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యార్థులకు ఆధునిక క్లాస్ రూమ్స్ హాస్టల్ బిల్డింగు మరుగుదొడ్లు టీచింగ్ స్టాఫ్ రూమ్స్ ఫర్నిచర్ ఆధునికరణ పనులకు ప్రభుత్వం ప్రత్యేక అంచనాలతో నిధులు మంజూరు చేసింది. గత ఐదేళ్లు నిరాదరణకు గురైన గిరిజన గురుకుల పాఠశాలలు ,హాస్టల్స్ కు పూర్వ వైభవం తీసుకు రావాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వెంటనే విద్యా వ్యవస్థ పై ప్రత్యేక దృష్టించింది సొంత భవనాలు లేని హాస్టల్స్ పాఠశాలను దీంతో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో గిరిజన వసతి పాఠశాలల మౌలిక సదు పాయాల అభివృద్ధికి కార్యాచరణకు పూనుకుంది. ఆత్యాధునిక వసతులతో హాస్టల్ భవనం నిర్మించేలా ప్రణాళికలు చేశారు. ఐదేళ్లు సమస్యలతో సహ వాసం చేసిన విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉండాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషితో నూతన బిల్డింగ్ నిర్మాణానికి ప్రభుత్వం రూపకల్పన చేసింది. దీనిలో భాగంగా నూతన తరగతి గదుల నిర్మాణం రూ.1.60 కోట్లు , నూతన హాస్టల్ బిల్డింగ్ నిర్మాణానికి రూ. 3.19 కోట్లు,ఫర్నిచర్ కొనుగోలుకు రూ.16 లక్షలు ,ఆధునికరణ పనులకు రూ.35 లక్షలు ప్రభుత్వం విడుదల చేసింది. త్వరలో భవన నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నారు. విద్యార్థుల కష్టాలకు చెక్ పడనుంది.

## రైతు ప్రయోజనాలే ధ్యేయం

**మార్కెట్ యార్డు చైర్మన్ పూర్ణ కుమారి**

విశాలాంధ్ర - వేమూరు : రైతు ప్రయో జనాలే ధ్యేయంగా వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు పాలకవర్గం పనిచేస్తుందని మార్కెట్ యార్డు చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి తెలియజేశారు.గురువారం స్థానిక మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ యార్డు పరిధిలో జరగ నున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి యార్డ్ కార్యదర్శితో చర్చించారు.అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మార్కెట్ యార్డు పరిధిలో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేమూరు మార్కెట్ యార్డు పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు మార్కెట్ యార్డు నిధుల నుంచి రూ.6.50 కోట్లుతో అభివృద్ధి కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రూ.4.50 కోట్లుతో వేమూ రు, భట్టిప్రోలు యార్డుల్లో నూతనంగా గోదాముల నిర్మా ణం చేపట్టేందుకు చర్యలు తీసు కుంటున్నామన్నారు. అదేవిధంగా వేమూరు మార్కెట్ యార్డు కార్యాల యంలో సీసీ రోడ్ నిర్మాణం, మార్కెట్ యార్డు ఆవరణలో సీసీ కెమెరా ఏర్పాటు కూడా జరు గుతుంద న్నారు.వేమూరు మార్కెట్ యార్డు పరిధిలో నూతనంగా చెక్ పోస్టుల ఏర్పాటుకు కూడా పాలకవర్గం చర్యలు తీసుకుందని చైర్మన్ పూర్ణ కుమారి వివరించారు.రైతు ప్రయోజ నాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచనల మేరకు డొంక రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అందు కు సంబంధించి నిధులు కేటాయింపు జరుగుతుందని ఆమె తెలియజేశారు.

## భూముల రీసర్వేకు రైతులు సహకరించాలి: తహసీల్దార్

విశాలాంధ్ర - వేమూరు : ప్రభుత్వ ఆదేశాల మేరకు భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ సుశీల తెలియజేశారు.గురువారం కుచ్చెళ్ళపాడు గ్రామంలో భూముల రిసర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ రైతులు భూములు సర్వే చేయకపోవడం వల్ల వివాదాలకు గురవు తున్నారని,వాటిని పరిష్కరించి రైతులకు ప్రయోజన కరంగా ఉండే రీతిలో భూముల రీసర్వే చే యించేందుకు ప్రభుత్వం చర్యలు తీసు కుంటుంద న్నారు.అందులో భాగంగా కొన్ని గ్రామాల్లో రిసర్వే పూర్తయిందని కుచ్చెళ్ళపాడు గ్రామంలో కూడా భూముల సర్వే ప్రారంభం జరుగుతుందన్నారు. సమావేశంలో సర్పంచ్ గాజుల వెంకట సుబ్బ య్యడిటి రవీంద్ర, వీఆర్వోలు,రైతులు ఉన్నారు.

## ఎస్సైకు రెడ్ క్రాస్ సభ్యుల సన్మానం

విశాలాంధ్ర - కర్లపాలెం : జిల్లాలో కర్లపాలెం పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా ఎంపికైన సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు స్థానిక ఎస్సై రవీందర్‌ని అభినందించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర జరిగిన కార్యక్రమంలో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్రాంచ్ వారు సంయుక్తంగా ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ శాంతియుతమైన సమా జం,ఆరోగ్యవంతమైన సమాజానికి రెడ్ క్రాస్ కృషి చేస్తుందని,అందులో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుటలోనూ,దొపిడీ సొమ్ము రికవరీ లోను కర్లపాలెం పోలీస్ స్టేషన్ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎస్సైని రెడ్ క్రాస్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కర్లపాలెం రెడ్ క్రాస్ ప్రతినిధులు పరమానంద కుమార్,పి. ధనుంజయరావు, రాజేష్ పాల్గొన్నారు.

## లక్ష్మమ్మకి నివాళులు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని దూబ గుంట గ్రామానికి చెందిన చింతలపూడి లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందింది. ఆమె దశదినకర్మ గురు వారం జరిగింది. వైసీపీ మండల అధ్యక్షులు గంగ సాని హుస్సేన్ రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి నివా ళులర్పించారు. వైసీపీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్ల విజయభాస్కర్ రెడ్డి జొన్నలగడ్డ గోవిందయ్య శ్రీరామ్ శ్రీనివాసులు ఆంజనేయులు, మస్తాన్ రెడ్డి, బాలకృష్ణ, కొండారెడ్డి, మాల్యాద్రి, చంద్రయ్యా, దేవయ్య తదితరులు లక్ష్మమ్మకు నివాళులర్పించారు.

## పదవి అంటే బాధ్యత

**- హరిచంద్ర ప్రసాద్‌కు పూర్తి సహకారం**

**- బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ**

విశాలాంధ్ర - బాపట్ల : పదవి అంటే బాధ్యత అని సొసైటీ చైర్పర్సన్ గా బాధ్యతలు చేపడుతున్న తాత హరిచంద్ర ప్రసాద్ కు అపూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. బాపట్ల మండలం నందిరాజుతోట గ్రామంలో ప్రాథమిక సహకార సొసైటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్ పర్సన్ గా తాతా హరి చంద్ర ప్రసాద్ , సభ్యులుగా పల్లప్రోలు శంకర్రావు, కోకి హరిబాబు రెడ్డి లతో ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందుల బాలకోటేశ్వరరావు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

### మార్కులిస్టు పోయినవి

ప్రకాశంజిల్లా పెద్ద అలవలపాడు గ్రామం, పెద్దచెర్లోపల్లి మండల వాస్తవ్యులు గోగడి ప్రవీణ్ కుమార్, తండ్రి కృష్ణయ్యకు సంబంధించిన 10వ తరగతి రోల్ నెం. 0428201 మరియు ఇంటర్ మార్కుమెమో రిజిష్టర్ నెం. 070745173 ది. 12-07-2025 నాడు జిరాక్స్ తీయించు నిమిత్తం పెద్ద అలవలపాడు నుండి పెద్దచెర్లోపల్లి బైకుపై వస్తుండగా మార్గమధ్యలో పోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలుపగలరు.

సెల్ నెం. 9666398929

## క్షయ వ్యాధి రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - మార్టూరు : క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని సంబంధిత రోగులు నిర్భయంగా పరీక్షలు చేయించుకొని వైద్య సౌకర్యాలు వినియోగించుకోవాలని మార్టూరు మండల టీబీ యూనిట్ డాక్టర్ శ్రీహర్ష అన్నారు.మార్టూరు ప్రభుత్వాసుపత్రిలో గురువారం మార్టూరు,బల్లికురవ,సంతమాగులూరు,యద్దనపూడి మండలాల క్షయ రోగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షయ వ్యాధి రోగులకు జబ్బు తగ్గేంత వరకు ఉచితంగా మందుల పంపిణీ చేసి ప్రతినెల రూ.1000 ఆర్థిక సహాయం ప్రభుత్వ పరంగా అందుతుందని ఆయన తెలిపారు. సమతుల పోషకాహారంతో వ్యాధిని త్వరగా నిర్మూలించవచ్చని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,నామ్ ఎక్స్ప్రెస్ వేవ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నాలుగు మండలాలలోని 70 మంది క్షయ రోగులకు 11 రకాల పోషక పదార్థాలతో కూడిన కిట్లను సూపరింటెండెంట్ డాక్టర్ ట్లర్ అశోక రెడ్డితో కలిసి శ్రీహర్ష పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, టీబీ యూనిట్ సిబ్బంది,రోటరీ ప్రతినిధి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## కండక్టర్ కాశయ్యకు సన్మానం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : తన వృత్తి ధర్మాన్ని, అంకితభావంతో పనిచేసి మన్ననలు పొందిన వ్యక్తి అని మార్కాపురం డిపో మేనేజర్ నర సింహులు తెలిపారు. గురువారం పదవి విరమణ సందర్భంగా మార్కాపురం ఆర్టీసీ ప్రాంగణం నందు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం డిపో మేనేజర్ ఆర్ నర్సింలు పాల్గొని మాట్లాడుతూ మార్కాపురం డిపోలో 35 సంవత్సరాలుగా కండక్టర్గా విధులు నిర్వహిస్తూ నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో సెక్రటరీగా పనిచేస్తూ, పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి ఉంటది కనుక, పదవి విరమణ చేస్తున్న సందర్భంగా కండక్టర్ కాశయ్యకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా రవాణా, గ్యారేజ్ సిబ్బంది, కండక్టర్లు డ్రైవర్లు, యూనియన్ నాయకులు ఘనంగా పూలమాలలతో, శాలువాలతో, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి..

విశాలాంధ్ర-పొన్నలూరు : ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం డిప్యూటీ ఎంపీడీవో కారం శెట్టి నాగేశ్వరరావు పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలువురు నాయకులు మాట్లాడుతూ నాగేశ్వరరావు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారని వారి సేవలు అభినందనీయమని కొనియాడారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది, మండలంలో నాయకులు పూల మాలవేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సచివాల యం సిబ్బంది మండలంలో టీడీపీ, వైసీపీ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను విజయవంతం చేయడానికి ఆగస్టు 3వ తేదీన యర్రగొండపాలెం నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు రెండు వేల కోట్లు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని తెలిపారు. దొనకొండను పారిశ్రామిక అబ్బుగా ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని, రామాయపట్నం పోర్టును వెంటనే పూర్తి చేయాలని, ప్రజలకు సాగు, త్రాగు నీరు అందించాలని, మార్కాపురం ను నూతన జిల్లా గా ఏర్పాటు చేయాలని, ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని, ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని తదితర అంశాలను చర్చించడం జరిగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి నిధులు, జన సమీకరణ ప్రధాన మైన విషయాలు చర్చించడం జరిగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెవివి ప్రసాద్ తదితరులు హాజరవుతారు. ముందుగా యర్రగొండపాలెంలోని ఆర్అండ్బి బంగ్లాలో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి అగ్రిగోల్డ్ బాధితులు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించిన మందకృష్ణ మాదిగ

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని అరుంధతి నగర్కు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు గర్నిపూడి సుబ్బారావు సుజాత రెండవ కుమారుడైన నీరజ్ రెండు వారాల క్రితం ఒంగోలులో మరణించడంతో కుటుంబం శోకసముద్రంలో ఉండడంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ సమాచారం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు గురువారం నాడు టంగుటూరు అరుంధతి నగర్లోని సుబ్బారావు కుటుంబాన్ని సందర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి సుబ్బారావుని ధైర్యపరిచాడు. టంగుటూరు వస్తున్న మందకృష్ణను స్వాగతం పలికేందుకు టంగుటూరులోని ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పూల మాలలతోటి పువ్వుల తోటి ఘన స్వాగతం పలికారు. డప్పుల చప్పుడుతో ఊరంతా మోగింది. ఇంత అభిమానం చూపిస్తున్న నాయకులు కార్యకర్తలకు ఆయన ప్రేమతో చేతులు జోడించి కార్యకర్తలకు అభినందనలు తెలుపుతూ ర్యాలీ కొనసాగింది. ఎంతోమంది ఆయన్ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి ఎంతోమంది అభిమానులు వచ్చి ఆయనతో కరచాలనం చేశారు. రానున్న రోజుల్లో కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామాలలో కమిటీలు వేస్తున్నారని రావినూతల చంద్ర మాదిగ ఆ పనిలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బక్కా సుదర్శన్ కొమ్ము భాను చందు అందులకుర్తి భాస్కర్ కొమ్ము చిట్టి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మాటలన్నీ అబద్ధాలు

### మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పేవన్నీ అబద్ధాలే అని మాజీ డిప్యూటీ స్పీకర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్ కోన రఘుపతి తెలిపారు. బాపట్ల మండలం ఆదర్శనగర్లో మంగళవారం రాత్రి బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ సీఎం పీఠం కోసం అమలు చేయలేని హామీలిచ్చి అబద్ధాలు చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత నారా చంద్ర బాబు నాయుడుకే దక్కుతుందన్నారు. మనం కూడా హామీలుద్దాం అని వైయస్ జగన్ కు సూచించిన మనం అబద్ధాలు చెప్పకూడదు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే మన జీవిత కర్తవ్యం అని వైయస్ జగన్ చెప్పారని గుర్తు చేశారు. పప్పు బెల్లంల పథకాలు పంచి పెడుతున్నారని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విమర్శించిన చంద్రబాబు నాయుడు ఎప్పుడు ఆ పథకాలను ఎందుకు అమలు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేయడం మభ్యపెట్టడం చంద్రబాబు నాయుడుకు అలవాటని తెలిపారు. కూటమి ఏడాది పాలనలోనే ప్రజల నుంచి వ్యతిరేకత కూడగొట్టుకున్నారని రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వంపై విరుచుకు పడేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆదర్శనగర్ లో జరిగిన కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలిరావడం ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, బాపట్ల ఎంపీపీ హరి బాబు, నాయకులు నక్క వీరారెడ్డి, గవిని కృష్ణ మూర్తి, జోగి రాజా ఆదే చందు పాల్గొన్నారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలో అనే రాష్ట్రాల్లోని రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించాలని పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ పార్లమెంట్లో ప్రస్తావించడం పట్ల రాష్ట్ర రజక సంక్షేమ కార్యచరణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చెన్నుపల్లి వెంకటరమణ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దేశంలో17 రాష్ట్రాల్లో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని, మంది ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తదితర రాష్ట్రాల్లో కూడా రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించాలన్న డిమాండ్ ను పార్లమెంట్లో చర్చి పెట్టాలని సందర్భంగా కోరారు . బీసీలుగా ఉన్న రైతుకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు.

## డీలర్లు మెరుగైన సేవలు అందించాలి

### -తహసీల్దార్ బీవీ రమణారావు

విశాలాంధ్ర -తాళ్లూరు: రేషన్ దుకాణ డీలర్లు మెరుగైన సేవలు అందించాలని తహసీల్దార్ బివి రమణా రావు కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మండలరేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క డీలరు సమయ పాలనపాటించి దుకాణాలను తీసి కార్డు దారులకు మంచి సేవలు అందించాలని చెప్పారు. సీనియర్ సిటిజన్స్ను 26 నుండి 30వ తేది లోపు వారి నివాసాల వద్దకు రేషన్ పంపాలని కోరారు. అనంతరం డీలర్ల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ను సన్మానించారు. విర్ల చంద్రశేఖరరావు, డీలర్ల సంఘ బాధ్యులు పిన్నిక రమేష్, తిరుపతి స్వామి, నాదెళ్ల శ్రీను, పేరి రెడ్డి , శ్రీను, నాగేశ్వరరావు, బ్రహ్మారెడ్డిలు పాల్గొన్నారు.

## వేములపాడులో

## 'సుపరిపాలన తొలి అడుగు'

విశాలాంధ్ర - కనిగిరి : హనుమంతుని పాడు మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మాజీ మండల పార్టీ అధ్యక్షులు అలాగే క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సర్పంచ్ మల్లెల తిరుపతయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, యేసయ్య, వెంకటేశ్వర్లు, రామినేని సుధాకర్, సభగాని నరసింహులు, సుబ్బారావు, గాయం కాశిరెడ్డి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ వేడుకల్లో ఎంపీపీ సావిత్రి

విశాలాంధ్ర- కనిగిరి : కనిగిరి మండల పరిధిలోని ఏరువారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన మహబూబ్ ముంతాజ్, చైర్మన్ అబ్దుల్ గఫార్ దంపతులను సన్మానించిన హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి. వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సేవలు చిరస్మరణీయం : ఎస్పీ తుషార్‌డూడి

**విశాలాంధ్ర - బాపట్ల :** పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని పదవీ విరమణ పొందిన పోలీసులను జిల్లా ఎస్పీ తుషార్ డూడి కొనియాడారు.గురువారం పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.పదవీ విరమణ పొందిన వారిలో బాపట్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూన కాటూరి శ్రీనివాసరావు,బాపట్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తూన ఆరవ వెంకట సత్యనారాయణ రెడ్డి,భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన రావూరి వెంకట శివ రెడ్డయ్యలు పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా ఎస్పీ పదవీవిరమణ పొందిన పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి,పోలీస్ సిబ్బందికి ప్రత్యేకముగా శుభాకాంక్షలు తెలియజేశారు.వారి పిల్లల చదువులు గురించి అడిగి తెలుసుకున్నారు.పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు.ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించలన్నారు. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమన్నారు.పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాలని,ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా కలవవచ్చునని, సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ పి.విజయసారధి,అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దిన్,పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

**విశాలాంధ్ర - అద్దంకి :** అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశహాలులో గురువారం జరిగింది.సమావేశంలో అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధికి పనులకు సంబంధించి అజెండాలోపందుపరిచిన అంశాలను మున్సిపల్ ఆర్ఐ అర్జునరావు సభ్యులకు చదివి వినిపించారు.అభ్యంతరాలు రాకపోవడంతో అజెండాలోని అంశాలన్నీ కౌన్సిల్ ఆమోదించినట్లు చైర్పర్సన్ తెలిపారు.కమిషనర్ రవీంద్ర,మేనేజర్ శ్రీదేవి,ఏఈ లోకేష్ పాల్గొన్నారు.

## బాధ్యతగా ప్రజలకు సేవలందించాలి

### -ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**విశాలాంధ్ర - బాపట్ల రూరల్ :** బాధ్యతగా ప్రజలకు సేవలందించాలని ఎమ్మెల్యే వేగేశ నరేంద్ర వర్మ అన్నారు.గురువారం మండలంలోని కంకటపాలెం,చెరువు జమ్ములపాలెం,నందిరాజుతోట గ్రామలలో ప్రాథమిక సహకార సొసైటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట టీడీపీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# చేనేత రంగ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

### సీపీఐ బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్

**విశాలాంధ్ర - చీరాల రూరల్ :** చేనేత రంగ పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సీపీఐ బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్ డిమాండ్ చేశారు. దేశాయిపేట నుండి దేవాంగపురి సెంటర్ వరకు నిర్వహించిన చేనేత పరిరక్షణ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం చౌడేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేనేతపై విధించిన జీఎస్టీ పన్నును రద్దు చేయాలన్నారు.ముడి సరుకుల ధరలు,ఉత్పత్తి అయిన వస్త్రాలపై జీఎస్టీ వలన అధిక భారం పడుతుందని, ధరలు పెరిగి సామాన్యులకు చేనేత ఉత్పత్తులు దూరం అవుతున్నాయన్నారు. ప్రభుత్వాలు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో చేనేతలకు 300 యూనిట్ల విద్యుత్ సరఫరాను ఉచితంగా ఇస్తామన్నారని,కానీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని మర్చిపో యారన్నారు.విద్యుత్ చార్జీలు పెంచడం వలన సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.అసంఘటిత రంగంలో ఉన్న చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఆగస్టు నెల 5వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ ప్రభుత్వాల ఏలుబడిలో ఉన్నవారు మరింత ఉన్నవారు అవుతూ పేదలు నిరుపేదలు అయ్యారని,ఈ అంతరాలు తొలగి సంక్షేమం అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.కొత్తపేట మాజీ సర్పంచ్ ఊటుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరం కలిసి ఐకమత్యంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. శీలం రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు పెట్టుబడి దారులకు అనుకూలంగా బడుగు, బలహీన వర్గాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటున్నాయని ఉద్యమాలు, పోరాటాల ద్వారానే మన హక్కులు సాధించుకుందామన్నారు. దామర్ల శ్రీకృష్ణ మాట్లాడుతూ సరి అయిన గిట్టుబాటు వేతనాలు లేక చాలా మంది చేనేతను వదలి ఇతర రంగాలకు మళ్లుతున్నారని,గతంలో 5000 మంది ఉండే చేనేత కార్మికులు ఇప్పుడు 500 మందికి తగ్గిపోయారన్నారు.ప్రభుత్వాలు చేనేత సంక్షేమానికి చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు మాట్లాడుతూ చేనేతలకు పరిపాలనలో భాగస్వామ్యం లేకుండా పోయిందని, చేనేత సమస్యలను చట్ట సభలలో ప్రస్తావించే వారు లేరన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదాలు వేస్తూ ప్రభుత్వాలు చేనేతలకు ప్రాతినిధ్యం లేకుండా చేస్తున్నారని, రెండున్నర లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో అతి ప్రాముఖ్యమైన చేనేత రంగానికి కనీస నిధులు కేటాయించడం లేదన్నారు. ఉద్యమాలు, పోరాటాల ద్వారా నే సాధించగలమని,ప్రతి ఒక్కరూ బాధ్యతగా నాయకులు ఇచ్చే పిలుపు మేరకు ఉద్యమాలు,ర్యాలీలలో పాల్గొ నాలని కోరారు. బీరక సురేంద్ర,మాచర్ల మోహన్‌రావు,సీపీఐ చీరాల నియోజకవర్గ సహాయ కార్యదర్శి కె.వీరాంజ నేయులు,దేవన వీర నాగేశ్వరరావు, చేనేతలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల్లో సీసీ కెమెరాలు,సెక్యూరిటీ తప్పనిసరి

- పూర్తి బాధ్యత బ్యాంకర్స్ దే
- రాత్రిపూట ప్రతి బ్యాంకుకి సెక్యూరిటీ పెట్టాలి
- బ్యాంకుల్లో దొంగతనాలను అరికట్టాలి
- డీఎస్పీ మెయిన్

**విశాలాంధ్ర - చీరాల టౌన్ :** ప్రతి బ్యాంకులో సీసీ కెమెరాలు,సెక్యూరిటీ కచ్చితంగా ఉండాలని డీఎస్పీ మెయిన్ అన్నారు.చీరాల పట్టణంలో ఉన్నటువంటి బాపనమ్మ కళ్యాణ మండపంలో డీఎస్పీ మెయిన్ ఆధ్వర్యంలో బ్యాంకర్స్‌కి రాత్రిపూట జరిగే దొంగతనాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రాత్రిపూట బ్యాంకుల్లో దొంగలు ఎక్కువగా దొంగతనాలు చేస్తున్నారని, వారిని అరికట్టాలని అందుకు రాత్రి వేళలో సీసీ కెమెరాలు,సెక్యూరిటీని నియమిస్తే దొంగతనాలు జరగకుండా ఉంటాయని,ప్రజలు తన డబ్బుని నమ్మకంగా బ్యాంకుల్లోనే దాచుకుంటారని,దొంగతనాలు జరిగితే ముఖ్యంగా ప్రజలె నష్టపోతారని చీరాలలో ఒక్క దొంగతనం కూడా అవకాశం ఇవ్వకూడదని అలా జరగకుండా ఉండాలంటే ప్రతి బ్యాంకు ఉద్యోగి పోలీస్ వారికి సహకరించాలన్నారు.ముఖ్యంగా దొంగలు ఎప్పుడైనా దొంగతనాలు చేయాలనుకుంటే బ్యాంకు పరిధిలో కొన్ని రోజులు నిఘా నిర్వహించే చేసే అవకాశం ఉందని అలా ఎవరైనా అనుమానాస్పదంగా బ్యాంకులో కానీ బ్యాంక్ ఆధ్వర్యంలో కనిపిస్తే వెంటనే స్పందించి పోలీసువారికి తెలియజేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని,బ్యాంక్ తలుపులు కిటికీలు బలంగా ఉండేలా చూసుకోవాలని కోరారు.ఎవరైనా డబ్బులు మనకు తెలియకుండా విసిరేస్తే ఎంతమంది వెతికిన అది దొరకకుపోవచ్చు అలాంటిది ఇక్కడ దొంగతనం చేసి దొంగ ఎక్కడ ఉన్నా సరే వారిని అరెస్ట్ చేస్తున్నాం అలాంటి కష్టమైన పనిని పోలీసు వారు నిర్వహిస్తుంటే బ్యాంకు వారు రాత్రిపూట సెక్యూరిటీని నిర్వహిస్తే ఇలాంటి అసంఘటనలకు త్రోవ ఉండదని చెప్పారు.ప్రజలు నష్టపోయేలా ఏ బ్యాంకులో దొంగతనం జరిగిన ఆ బ్యాంక్ ఉద్యోగులపైనే కేసులు నిర్వహిస్తామని తేల్చి చెప్పారు. అందరూ బ్యాంకర్స్ జాగ్రత్తగాలు పాటిస్తారని ఆశిస్తున్నానన్నారు. రెండవ పట్టణ సీఐ నాగభూషణం,రూరల్ సీఐ శేషగిరిరావు,ఇపురుపాలెం ఎస్సై చంద్రశేఖర్,వేటపాలెం ఎస్సై జనార్ధన్,వన్ టౌన్ మహిళా ఎస్సైలు గవిని వాణిశ్రీ,రాజ్యలక్ష్మి, బ్యాంకర్స్ పాల్గొన్నారు.

# సమిత్వ సర్వేపై సచివాలయాల సిబ్బందికి శిక్షణ

**విశాలాంధ్ర - పర్చూరు :** మండలంలోని గ్రామలలో నిర్వహించే సమీత్వ సర్వేపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ హాయకులకు,వీఆర్వోలకు, సర్వేయర్లకు, డిజిటల్ అసిస్టెంట్లకు, తదితర సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో వి. ప్రద్యుమ్న కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో సమిత్వ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించడానికి పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ కార్యాలయంలో గ్రామసభలు నిర్వహించాలని చెప్పారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో కె.సత్యనారాయణ శిక్షణ ఇచ్చి మాట్లాడుతూ గ్రామాల్లో సమీత్వ సర్వే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పర్చూరు మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో పేజ్ రెండు కార్యక్రమం కింద ఆగస్టు ఒకటో తేదీ నుండి గ్రామాల్లో సర్వే నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. సర్వే కార్యక్రమాన్ని సంబంధించి రోవర్ ఉపయోగించి ఫీల్డ్‌లో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. 13 గ్రామ పంచాయతీలో సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవా

**విశాలాంధ్ర -కంభం :** రైతులపొలంపనుల అవసరాలకు రాష్ట్రప్రభుత్వం ఆగస్టు 2వ తేదీన రైతుల ఖాతాల్లో అన్నదాతసుఖీభవ పతకం కింద రూ.7 వేలు జమ చేస్తునట్లు కంభం మండల వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్ తెలిపారు. పంటలు బీమా చెల్లించుటకు గురువారం ఆఖరు తేదీ అన్నారు. ప్రతిఏడాది 16 వందల హెక్టార్ల పంటలు వేస్తున్నారని పేర్కొన్నారు.